| 1. | **Borrowers: M/s Yadav Mobiles Prop. Mr. Rajneesh Yadav s/o Mr. Dhara Singh Yadav,** Near Gas Chouraha, Pilibhit, U.P. **Guarantors : Mrs. Kirti Yadav w/o Mr. Rajneesh Yadav**, H.No. 423, Awas Vikas Colony, Pilibhit 262001 BRANCH : PILIBHIT, NEAR CHHATRI CHAURAHA, UP PILIBHIT | Residential plot situated at Plot No. 1241/1, Moh. Wasil, Pilibhit, UP having area 253.16 sq.mtr. in the name of Mrs. Kirti Yadav w/o Mr. Rajneesh Yadav & **Bounded as : East** : Plot of Mr. Bhagirath & lane 10 feet wide, **West** : House of Md. Shafi Qadri, **North** : Plot of Daulat Ram & others, **South** : House of Md. Shafi Qadri & Roshan Lal | Rs. 7,95,848.15/- (Rupees. Sevan Lac ninty five thousand eight hundrad forty eight & fifteen paisa as on 31.03.2021 and further interest and recovery expenses | Rs. 23 Lac | Rs. 2.3 Lac |

TERMS AND CONDITIONS: The sale shall be subject to the Terms & Conditions prescribed in the Security Interest (Enforcement) Rules 2002 and to the following further conditions:
1. The properties are being sold on "AS IS WHERE IS BASIS" and "AS IS WHAT IS BASIS" and "WHATEVER THERE IS BASIS". 2. The particulars of Secured Assets specified in the Schedule herein above have been stated to the best of the information of the Authorised Officer, but the Authorised Officer shall not be answerable for any error, misstatement or omission in this proclamation. 3. The Sale will be done by the undersigned through e-auction platform provided at the Website www.mstcecommerce.com on 13.07.2023 @12:00 Noon to 4:00 P.M. 4. For detailed term and conditions of the sale, please refer www.mstcecommerce.com or www.unionbankofindia.co.in 5. For further details, Please contact above mentioned branch. 6. Last Date for submission of EMD- on or before the commencement of day of E-Auction.

Date : 04.05.2023 Place : Pilibhit/Bareilly Authorised Officer, Union Bank

## రైలొచ్చినా గేటు వేయలేదు..!

- స్థానికుల అప్రమత్తతతో తప్పిన ప్రమాదం

ప్రజాశక్తి-కదిరి అర్బన్

శ్రీ సత్యసాయి జిల్లాలో పెనుప్రమాదం తప్పింది. రైలు వస్తున్న శుక్రవారం రాత్రి కదిరి పట్టణ సమీపంలోని కుటాగుళ్ల రైల్వే గేటును వేయలేదు. ప్రయాణికుల అప్రమత్తతో పెనుప్రమాదం తప్పింది. ఇందుకు సంబంధించి స్థానికుల కథనం ప్రకారం..కదిరి పట్టణం కుటాగుళ్ల వద్ద రైల్వే గేటు ఉంది. ఈ మార్గంలో తిరుపతి-చెన్నై వైపునకు నిత్యం వందలాది వాహనాలు తిరుగుతుంటాయి. శుక్రవారం రాత్రి 11 గంటల సమయంలో రైలు వస్తున్న సమయంలో గేట్ వేయకుండా రైల్వే ఉద్యోగి నిర్లక్ష్యంగా వ్యవహరించాడు. ట్రాక్‌పై వాహనాలు తిరుగుతున్న సమయంలో ఒక్కసారిగా నాగర్ కోయిల్-చెన్నై రైలు దూసుకొచ్చింది. ఆ సమయంలో ట్రాక్‌పై వాహనాలు లేకపోవడంతో పెనుప్రమాదం తప్పింది. గేట్ వేయకపోవడాన్ని గమనించిన లోకో పైలెట్ కొంతదూరం వెళ్లాక రైలును నిలిపేశాడు. ఈ ఘటనపై రైల్వే ఉన్నతాధికారులకు సమాచారం ఇచ్చాడు. ఈ ఘటనను సీరియస్‌గా తీసుకున్న రైల్వే ఉన్నతాధికారులు గేట్‌మెన్‌ను సస్పెండ్ చేసినట్లు తెలుస్తోంది.

**ప్రజాశక్తిపై స్పందన ఫోన్ : 9490099006**

ప్రజల పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. ప్రజాశక్తిలో మీకు నచ్చిన నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకువస్తే మరింత పదును పెట్టుకోవడానికి వీలవుతుంది.

94900 99006 ఫోన్ నెంబర్‌కు ఆదివారం మినహా ప్రతి రోజూ మధ్యాహ్నం 12 నుంచి సాయింత్రం 6 గంటల మధ్య మీ అభిప్రాయాలు తెలియజేయవచ్చు. మీరు చెప్పేది క్లుప్తంగా సూటిగా పద్ధతిగా వుండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగపడుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

అభిప్రాయాలు పంపదలిస్తే..

**స్పందన, ప్రజాశక్తి తెలుగు డైలీ, ప్రజాశక్తి భవనం-అమరరెడ్డి కాలనీ, అరవింద హైస్కూల్ దగ్గర, తాడేపల్లి, గుంటూరు జిల్లా - 522 501**కు కానీ **editorprajasakthi@gmail.com**కు పంపవచ్చు.

## ప్రభుత్వ ఉద్యోగులపై కక్షసాధింపు

- టిడిపి ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాజ్యాంగం కల్పించిన హక్కులను జగన్ ప్రభుత్వం హరిస్తోందని టిడిపి ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్ విమర్శించారు. ప్రభుత్వ ఉద్యోగులపై కక్షసాధింపు చర్యలకు పాల్పడటాన్ని టిడిపి ఖండిస్తోందని శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జగన్ నియంతృత్వ పాలనలో ప్రభుత్వ ఉద్యోగులకు సమయానికి జీతభత్యాలు అందేలా చట్టం చేయాలని కోరుతూ ఉద్యోగుల సంఘం నాయకులు గవర్నరును కలిసినందుకు వారిపై వేధింపు చర్యలకు ప్రభుత్వం దిగుతోందని అన్నారు. రాష్ట్రంలో ఆర్థిక క్రమశిక్షణ పాటిస్తూ ఫైనాన్షియల్ కోడ్‌లోని 72వ నిబంధన ప్రకారం ఉద్యోగులు, పెన్షన్లు, ఇతర క్లెయిమ్స్‌ను మొదటి హక్కుదారులుగా చేర్చాలని గవర్నరును కోరడం నేరమా? అని ప్రశ్నించారు. ఎపి ప్రభుత్వ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు సూర్యనారాయణతోపాటు మిగిలిన సభ్యులపై పోలీసులను అడ్డంపెట్టుకుని అక్రమ కేసులకు పాల్పడుతున్నారని విమర్శించారు. ప్రభుత్వం వెంటనే ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు.

## 6న తిరుపతిలో 'ఆదిపురుష్' ప్రీరిలీజ్

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో

రామాయణం ఆధారంగా తెరకెక్కిన 'ఆదిపురుష్' సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను తిరుపతిలో నిర్వహించనున్నారు. వెంటకేశ్వర యూనివర్సిటీ స్టేడియంలో ఆరవ తేదీ సాయంత్రం ఐదు గంటలకు ఈవెంట్ ప్రారంభవుతుందని మేకర్స్ అనౌన్స్ చేశారు. తెలుగు, హిందీ భాషల్లో ఏకకాలంలో తెరకెక్కిన ఈ సినిమాను టి సిరీస్ సంస్థ, రిట్రో ఫైల్స్ రూ. 500 కోట్ల భారీ బడ్జెట్ తో సంయుక్తంగా నిర్మించాయి. ప్రభాస్ రాముడిగా, కృతి సనన్ సీత పాత్రలో నటించిన విషయం తెలిసిందే.

## రోడ్లు రక్తసిక్తం

(మొదటిపేజీ తరువాయి)

ప్రమాదంలో పీలేరుకు చెందిన ముబారక్ ఇర్షాద్ (29) సంఘటన స్థలంలోనూ, తీవ్రంగా గాయపడిన

విజయ్ కుమార్ (52) పీలేరు ప్రభుత్వ ప్రాంతీయ ఆస్పత్రిలోనూ మృతి చెందారు.

తిరుపతిలో వైద్యం చేయించుకుని తన సన్నిహిడుతో కలిసి ద్విచక్ర వాహనంపై అన్నమయ్య జిల్లా గాలివీడు మండలం వెలిగల్లు పంచాయతీ ఇందుకూరు వాండ్లపల్లికి చెందిన కృష్ణయ్య (50) వస్తున్నారు. పీలేరు మండలం పొంతల చెరువు క్రాస్ సమీపంలో వారి వాహనాన్ని లారీ ఢీకొనడంతో ఆయన తీవ్రంగా గాయపడ్డాడు. పీలేరు ప్రభుత్వ ప్రాంతీయ ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందారు.

పార్వతీపుం మన్యం జిల్లా పాలకొండకు చెందిన బొద్దాన లక్ష్మి (51) సొంతపనిమీద వెళ్తుండగా పాలకొండ మండలం అన్నవరం ప్రాంతంలో సినిమా థియేటర్ ఎదురుగా లారీ ఢీకొట్టింది. దీంతో, ఆమె అక్కడికక్కడే మృతి చెందారు.

పార్వతీపురం నుంచి గుమ్మలక్ష్మీపురం వెళు న్న ఆర్‌టిసి బస్సు పార్వతీపురంలోని కన్యకా పరమేశ్వరి గుడి ఎదురుగా టివిఎస్ ఎక్స్‌ఎల్‌ను ఢీకొంది. దీంతో, ఎక్స్‌ఎల్‌ను నడుపుతున్న పార్వతీపురానికి చెందిన వృద్ధునికి గాయాలయ్యాయి. వెనుక కూర్చొన్న ఆయన మనవడు సొండి హర్షత్ (3) అక్కడికక్కడే మృతి చెందాడు.

# భయంతో పరుగులు తీశాం

**ఘటనపై ప్రత్యక్ష సాక్షుల కథనం**



ఒడిశాలోని బాలాసోర్ జిల్లా బహనగ హైస్కూలులో ఉంచిన మృతదేహాలు



ప్రత్యేక రైలులో విశాఖకు వచ్చిన రైలు ప్రమాద క్షతగాత్రుడిని సెవెన్ హిల్స్ ఆస్పత్రికి తరలిస్తున్న సిబ్బంది

ప్రజాశక్తి-యంత్రాంగం

'చాలా భయం వేసింది. ఒక్కసారిగా వచ్చిన పెద్ద శబ్దానికి అందరమూ భయంతో పరుగులు తీశాం. కొద్దిసేపటికి మేము మా బ్యాగులు తీసుకొని బయటికి వచ్చేశాం. అక్కడ ఏం జరుగుతుందో కూడా తెలియని పరిస్థితిలో మేమున్నాము. రైలు ప్రమాదంలో ఎన్ని రైళ్లు ఢీకొన్నయన్నది కూడా మాకు తెలియలేదు. కొద్దిసేపటికి రైల్వే అధికారులు, అంబులెన్సులు ఘటన స్థలానికి చేరుకొని క్షతగాత్రులను భువనేశ్వర్ ఆస్పత్రికి తరలించారు. నేను మాత్రం ఒంటరిగా కిలోమీటరు దూరం నడిచి వెళ్లాను. అక్కడ నుండి బస్సులో భువనేశ్వర్ చేరుకున్నాను. అక్కడ నుంచి ప్రశాంతి ఎక్స్‌ప్రెస్‌లో ఏలూరు వచ్చాను' అంటూ... ఏలూరుకు చెందిన పిల్లి శ్రీకర్‌బాబు తన భయానక అనుభవాన్ని మీడియాకు తెలియజేశారు. ఏలూరు పట్టణంలోని లక్ష్మీనగర్ ప్రాంతానికి చెందిన ఆయన కోల్‌కత్తాలో ఇండియన్ స్టాటికల్ ఇన్‌స్టిట్యూట్‌లో బ్యాచిలర్ ఆఫ్ స్టాటస్టిక్స్ డిగ్రీ మూడో సంవత్సరం చదువుతున్నారు. సెలవులు ఇవ్వడంతో కోరమాండల్ ఎక్స్‌ప్రెస్‌లో ఏలూరు వచ్చేందుకు శుక్రవారం మధ్యాహ్నం షాలిమార్‌లో ఎక్కాడు. రాజమండ్రికి చెందిన సీనియర్లు అదే రైలులో ఉన్నారు. సీనియర్ గోరక్ చందుపాల్‌కు గాయాలు కావడంతో భువనేశ్వర్‌లోని ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు.

**స్వల్ప గాయాలతో బయటపడ్డాం**

'మేమంతా బి-5 ఎసి బోగీలో ప్రయాణిస్తున్నాం. ఒక్కసారిగా బోగీలు పల్టీలు కొట్టాయి. మా బోగీ మాత్రం కుదుపునకు గురైంది. స్వల్పగాయాలతో బయటపడ్డాం' అని పార్వతీపురం మన్యం జిల్లా సీతంపేట మండలం కొత్త పనుకువలసకు చెందిన కాదూరి లోకేష్, ఆయన తల్లి అక్కమ్మ, భార్య విన్ని, పిల్లలు హేమంత్, కరిష్మా తెలిపారు. వీరంతా కోల్‌కత్తా నుంచి కోరమండల్ ఎక్స్‌ప్రెస్‌లో విశాఖ వస్తున్నారు. ప్రథమ చికిత్స అనంతరం ప్రత్యేక రైలులో రైల్వే అధికారులు వారిని విశాఖ తీసుకొచ్చారు.

**తిరుపతి వాసులంతా క్షేమం**

తిరుపతి స్టేషన్ నుంచి 18 మంది, రేణిగుంట నుంచి 8 మంది, గూడూరు నుంచి ఇద్దరు కలిపి మొత్తం 28 మంది కోరమాండల్ ఎక్స్‌ప్రెస్‌లో ప్రయాణించారని తిరుపతి ఎంపి గురుమూర్తి తెలిపారు. వీరంతా సురక్షితంగా ఉన్నారని ఆయన చెప్పారు.

**విశాఖ జిల్లా యంత్రాంగం, రైల్వే అధికారుల మధ్య సమన్వయ లోపం**

విశాఖకు చెందిన వారు ఫస్ట్ ఎసిలో ముగ్గురు, సెకండ్ ఎసిలో 14 మంది, థర్డ్ ఎసిలో 71 మంది, స్లీపర్ క్లాస్‌లో 22 మంది వెరసి 110 ప్రయాణిస్తున్నారని రైల్వే శాఖ అధికారులు తెలియజేయగా, విశాఖపట్నం కలెక్టరేట్‌లో ఎపి విద్యా శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ ఇచ్చిన గణాంకాలు దానికి భిన్నంగా ఉన్నాయి.

**సరైన సమాచారం లేదు**

కోరమాండల్ ఎక్స్‌ప్రెస్ ప్రమాదానికి సంబంధించి అన్ని రైల్వే స్టేషన్లలోనూ హెల్ప్‌లైన్ సెంటర్లు ఏర్పాటు చేసినప్పటికీ ఎక్కడా సరైన సమాచారం లభించడం లేదు. ఏయే రైళ్లు రద్దు అయ్యాయి? ఏ రైలు ఎప్పుడు వస్తుంది? అనే సమాచారం కూడా లభించలేదు. దీంతో, శుక్రవారం రాత్రి నుంచి వందలాది మంది ప్రయాణికులు విశాఖతో పాటు పలు రైల్వే స్టేషన్లలో ఇబ్బందులు పడ్డారు విశాఖపట్నానికి చెందిన వారు ఎంతమంది రిజర్వేషన్ చేసుకున్నారనే వివరాలు తప్ప, మరే ఇతర వివరాలూ అధికారుల వద్ద లేవు. స్వల్ప గాయాలతో బయటపడిన 245 మందితో బయలుదేరిన ప్రత్యేక రైలు నుంచి విశాఖలో పది మంది మాత్రమే దిగారు. వారిని ప్రధాన మార్గం నుంచి కాకుండా పక్క మార్గం నుంచి రైల్వే అధికారులు తరలించడంపై విమర్శలు వస్తున్నాయి.

### మత్స్యకారుడు మృతి



ఒడిశాలో జరిగిన రైలు ప్రమాదంలో శ్రీకాకుళం జిల్లా జగన్నాథపురానికి చెందిన వలస మత్స్యకారుడు మృతి చెందారు. ఆయన కుటుంబసభ్యులు, గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం... ఉపాధి నిమిత్తం ఒడిశాలోని బాలేశ్వర్‌కు చోడిపల్లి గురుమూర్తి (63) వలస వెళ్లారు. ప్రతి నెలా వృద్ధాప్య పింఛను కోసం గ్రామానికి వస్తుంటారు. పింఛను తీసుకుని ఈ నెల రెండో తేదీన కోటబొమ్మాళి రైల్వేస్టేషన్‌లో విశాఖ ఎక్స్‌ప్రెస్ ఎక్కి భువనేశ్వర్‌లో దిగారు. అక్కడ నుంచి బాలేశ్వర్‌కు యశ్వంతపూర్ రైలు ఎక్కారు. ఈ రైలు ప్రమాదానికి గురి కావడంతో మృతి చెందారు. ఆయనకు ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. ఇదే రైలులో ప్రయాణిస్తున్న సంతబొమ్మాళి మండలానికి చెందిన యల్లమ్మకు రెండు చేతులూ విరిగిపోయాయి. ప్రస్తుతం ఆమె భువనేశ్వరి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. జగన్నాథపురం గ్రామానికి చెందిన మైలపల్లి రాజేశ్వరి స్వల్ప గాయాలతో బయటపడ్డారు.

## హెల్త్ సెక్రటరీలకు బదిలీల్లో న్యాయం చేయాలి

**సిఎస్‌కు యుహెచ్‌ఎస్‌ఎ వినతి**

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

గ్రామ, వార్డు సెక్రటేరియట్లో పనిచేస్తున్న హెల్త్ సెక్రటరీలకు బదిలీల్లో న్యాయం చేయాలని, బదిలీల అప్లికేషన్స్‌లో 'అదర్స్' ఆప్షన్ ఇవ్వాలని, రిక్వెస్ట్ ట్రాన్స్‌ఫర్స్‌కు అవకాశం కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఎపి యునైటెడ్ విలేజ్ హెల్త్ సెక్రటరీస్ వెల్ఫేర్ అసోసియేషన్ (యుహెచ్‌ఎస్‌ఎ) డిమాండ్ చేసింది. ఈ మేరకు సిఎస్ జవహర్‌రెడ్డికి అసోసియేషన్ గౌరవాధ్యక్షులు ఎవి నాగేశ్వరరావు, వర్కింగ్ ప్రెసిడెంట్ కె అన్నమ్మ, అధ్యక్షులు ఎ మాధవి, ప్రధాన కార్యదర్శి బి ప్రభారాణి శనివారం లేఖ రాశారు. ప్రస్తుతం రిలీజ్ చేసిన ఉత్తర్వుల ప్రకారం గ్రామ, వార్డు సచివాలయం బదిలీల విషయంలో హెల్త్ సెక్రటేరియట్లకు తీరని అన్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. సచివాలయాల్లోని ఇతర డిపార్టుమెంట్ల సచివాలయ ఉద్యోగులకు ఇచ్చిన విధంగా హెల్త్ సెక్రటరీలకు మెడికల్ గ్రౌండ్, విడో, మ్యూచువల్స్ అంతర్ జిల్లాల బదిలీలు, అదర్స్ ఆప్షన్ కల్పించాలని వారు లేఖలో విజ్ఞప్తి చేశారు.

# టెక్నాలజీకి అనుగుణంగా బోధన

- ఉన్నత విద్యామండలి వార్షికోత్సవంలో బివిఆర్ మోహన్‌రెడ్డి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

మారుతున్న టెక్నాలజీకి అనుగుణంగా బోధన ఉండాలని సైంట్ వ్యవస్థాపకులు, పద్మశ్రీ బివిఆర్ మోహన్ రెడ్డి అన్నారు. అందుకు తగ్గట్టుగా తరగతిలో మార్పులు రావాలని కోరారు. ఎపి ఉన్నత విద్యామండలి 36వ వార్షికోత్సవ వేడుకలు విజయవాడలోని ఓ ప్రైవేట్ హోటల్‌లో శనివారం జరిగాయి. ఉన్నత విద్యామండలి ఛైర్మన్ కె హేమచంద్రారెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి మోహన్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. విద్య ఎల్లప్పుడూ మారుతోందని, విద్యార్థుల ఆలోచనలు కూడా మారుతున్నాయని చెప్పారు. ప్రస్తుతం టెక్నాలజీ ఆధారిత ఉద్యోగాలు పెరిగాయని, భవిష్యత్‌లో కూడా ఇంకా పెరుగుతాయని అన్నారు. రాబోయే పదేళ్లలో 10 కోట్ల మంది విద్యార్థులు తమ విద్యను పూర్తి చేసుకుని బయటకు వస్తారని చెప్పారు. మారుతున్న టెక్నాలజీకి ఆధారంగా బోధన కోర్సులు ఉంటేనే వీరికి ఉద్యోగాలు కల్పించగలమని చెప్పారు.

ఉన్నత విద్యామండలి మాజీ ఛైర్మన్ ఎల్ వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలోని యూనివర్సిటీల్లో 70 శాతం పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు. రానున్న కాలంలో వీటిని భర్తీ చేయకపోతే యూనివర్సిటీలను నడపడం సాధ్యం కాదన్నారు. కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులతో ఎక్కువకాలం నడపలేమని చెప్పారు. రెగ్యులర్ పోస్టుల భర్తీపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్ చర్యలు తీసుకోవాలని కోరారు. రాష్ట్ర విభజన సమయంలో ఉన్నత విద్యామండలి పలు ఇబ్బందులు ఎదుర్కొందని, కనీసం ఉండేందుకు కార్యాలయం కూడా లేదని గుర్తుచేశారు. విద్యాశాఖ సలహాదారు ఎ సాంబశివారెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం విద్యకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందని చెప్పారు. విద్యార్థుల ఎన్‌రోల్‌మెంట్ పెంచేందుకు ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఉన్నత విద్యామండలి ఛైర్మన్ కె హేమచంద్రారెడ్డి మాట్లాడుతూ జిల్లాకు ఒక యూనివర్సిటీని తీసుకురావడమే తమ లక్ష్యమని చెప్పారు. గత నాలుగేళ్లలో ఉన్నత విద్యలో అనేక సంస్కరణలు తీసుకొచ్చామన్నారు.

ఎపి స్కిల్‌డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఎమ్‌డి వినోద్ మాట్లాడుతూ.. విద్యార్థుల్లో స్కిల్ పెరిగేందుకు అనేక చర్యలను తీసుకుంటున్నామని చెప్పారు. ఉన్నత విద్యామండలి కార్యదర్శి నజీర్ అహ్మద్ వందన సమర్పణ చేసిన ఈ కార్యక్రమంలో ఎస్ మాధ్యూ, సెట్ల ప్రత్యేక అధికారి సుధీర్ రెడ్డి, అకడమిక్ సెల్ సెలీనా, ఉన్నత విద్యామండలి వైస్‌ఛైర్మన్ కె.రామ్మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

# బాధితుల రక్షణకు అత్యవసర చర్యలు

(మొదటిపేజీ తరువాయి)

చెప్పారు. అవసరమైతే నేవీ సహాయం తీసుకోవాలని విశాఖ జిల్లా కలెక్టర్‌కు సూచించామని తెలిపారు. శనివారం సాయంత్రం విశాఖ కలెక్టరేట్‌లో మంత్రులు జోగి రమేష్, కారుమూరి వెంకట నాగేశ్వరరావులతో కలిసి జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లికార్జున నేతృత్వంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో బొత్స మాట్లాడారు. ప్రమాదానికి గురైన కోరమాండల్ ఎక్స్‌ప్రెస్‌లో 482 మంది తెలుగువారు ప్రయాణం చేస్తున్నారని, వీరిలో 267 మంది సురక్షితంగా ఉన్నారని తేలిందన్నారు. 20 మందికి స్వల్పగాయాలయ్యాయని, 82 మంది ప్రయాణికులు ప్రయాణాలను రద్దు చేసుకున్నారని వెల్లడైందని తెలిపారు. 113 మంది ఫోన్లు ఎత్తకపోవడమో లేదా స్విచ్ఛాఫ్ చేయడమో జరిగిందని తెలిపారు. విశాఖలో దిగాల్సిన వారు 309 వరకూ ఉన్నారని, వారిలో 165 మంది సురక్షితంగా ఉన్నట్లు వెల్లడైందని చెప్పారు. రాజమండ్రిలో దిగాల్సిన వారు 31 మంది, ఏలూరులో దిగాల్సిన వారు ఐదుగురు, విజయవాడలో దిగాల్సిన వారు 137 మంది ఉన్నారని, వీరి ఫోన్ నెంబర్ల ఆధారంగా ట్రేస్ చేస్తున్నామని తెలిపారు. హౌరా వెళు న్న యశ్వంత్‌పూర్ ఎక్స్‌ప్రెస్‌లో రాష్ట్రం నుంచి 89 మంది రిజర్వేషన్లు చేయించుకున్నారని చెప్పారు. వారిలో విశాఖలో దిగాల్సిన వారు 33 మంది, రాజమండ్రిలో దిగాల్సిన వారు ముగ్గురు, ఏలూరులో దిగాల్సిన వారు ఒకరు, విజయవాడలో దిగాల్సిన వారు 41 మంది, బాపట్లలో దిగాల్సిన వారు ఎనిమిది మంది, నెల్లూరులో దిగాల్సిన వారు ముగ్గురు ఉన్నారని చెప్పారు. వారిలో 49 మంది సురక్షితంగా ఉన్నారని, ఇద్దరికి స్వల్ప గాయాలయ్యాయని తెలిపారు. పదిమంది రైలు ఎక్కలేదని, 28 మంది ఫోన్లు ఎత్తలేదని చెప్పారు. ఇచ్ఛాపురం నుంచి ఒంగోలు వరకు ఆస్పత్రులను అలర్ట్ చేశామని తెలిపారు. ఆదివారానికి పూర్తి సమాచారం వస్తుందని చెప్పారు. ఒడిశాలో కూడా తెలుగు ప్రజలకు ట్రీట్‌మెంట్ కోసం భువనేశ్వర్, కటక్‌లలో అపోలో సహా మరో రెండు కార్పొరేట్ ఆస్పత్రుల్లో సేవలందించేందుకు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ప్రమాదం జరిగిన తర్వాత గంట గంటకూ సిఎం జగన్ సమీక్ష నిర్వహిస్తున్నారని చెప్పారు. 50 మంది తాము ప్రయాణం చేయలేదని సమాచారమిచ్చారని తెలిపారు. 76 మందిని గుర్తించాల్సి ఉందని బొత్స సహా ఒడిశా నుంచి మంత్రి అమర్‌నాథ్ తెలిపారు. అవసరమైతే ఎయిర్ అంబులెన్సులను ఏర్పాటు చేసుకోవాలని సిఎం వైఎస్ జగన్ ఆదేశించినట్లు అమర్‌నాథ్ చెప్పారు. ఆచూకీ దొరకని వారిని కనుగొనేందుకు ఒడిశాలో తమ బృందం ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలిపారు.

**విశాఖ సెవెన్ హిల్స్‌లో ఇద్దరు చికిత్స**

భువనేశ్వర్ నుంచి విశాఖ వస్తూ కోరమాండల్ ఎక్స్‌ప్రెస్ ప్రమాదంలో గాయపడిన విశాఖ జిల్లా మారికవలసకు చెందిన భార్యాభర్తలు లోకేష్, బిన్నీ... విశాఖలోని సెవెన్ హిల్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. తలపై ఒకరికి గాయం అయ్యిందని మంత్రి బొత్స తెలిపారు. మరొకరికి వెనుక భాగంలో దెబ్బ తగిలిందని చెప్పారు.

**24/7 కంట్రోల్ రూమ్ ఏర్పాటు : విపత్తుల నిర్వహణసంస్థ**

కోరమాండల్ ఎక్స్‌ప్రెస్ ప్రమాద సంఘటనలో కనబడకుండాపోయిన లేదా క్షతగాత్రుల సమాచారం కోసం విపత్తుల నిర్వహణ సంస్థ రాష్ట్ర అత్యవసర ఆపరేషన్ సెంటర్‌లో 24/7 అందుబాటులో ఉండే కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు ఆ సంస్థ డైరెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ పేర్కొన్నారు. సమాచారం కోసం 1070, 112, 18004250101 ఫోన్ చేయాలని సూచించారు. బంధువులు, స్నేహితులు కనిపించకుండాపోతే సమాచారం కోసం 8333905022 వాట్సాప్ నెంబరుకు ప్రయాణికుని ఫొటో, ఇతర వివరాలు పంపించాలని కోరారు. ఎప్పటికప్పుడు పోలీస్ శాఖతో సమన్వయం చేసుకుంటూ ప్రజలకు వివరాలు తెలియజేస్తామని పేర్కొన్నారు.

**రైల్వే హెల్ప్ లైన్ నెంబర్లు**

**హౌరా :** 033 2638227<br>
**ఖరగ్‌పూర్ :** 8972073925, 9332392339<br>
**బాలాసోర్:** 8249591559, 7978418322, 8585039521<br>
**షాలిమార్ :** 9903370746<br>
**సంత్రాగచ్చి:** 8109289460, 8340649469

**విజయవాడ రైల్వే డివిజన్ హెల్ప్ లైన్ నెంబర్లు:**

**విజయవాడరైల్వే స్టేషన్ :** 0866 2576924<br>
**రాజమండ్రి :** 0883 2420541<br>
**నెల్లూరు రైల్వే స్టేషన్:** 0861 2342028<br>
**సమల్కోట్ రైల్వే స్టేషన్ :** 7780741268<br>
**ఒంగోలు :** 7815909489<br>
**బాపట్ల :** 08643 222178<br>
**తెనాలి :** 08644 227600<br>
**తాడేపల్లి గూడెం :** 08818 226162<br>
**గూడూరు :** 08642 250795<br>
**ఏలూరు :** 08812 232267

**దక్షిణ మధ్య రైల్వే రద్దు చేసిన రైళ్లు:**

రద్దు చేయబడిన రైళ్లు : 23<br>
దారి మళ్లించిన రైళ్లు : 26<br>
రీషెడ్యూల్ : 1<br>
షార్ట్ టెర్మినేటెడ్ : 2

**పలు రైళ్లు రద్దు**

ఒడిశాలోని బాలాసోర్ వద్ద జరిగిన రైళ్ల ప్రమాద దుర్ఘటన నేపథ్యంలో ఆ మార్గంలో ప్రయాణించాల్సిన పలు రైళ్లను రద్దు చేస్తున్నట్టు రైల్వే శాఖ తెలిపింది. 12839 హౌరా - చెన్నై సెంట్రల్ ఎక్స్‌ప్రెస్, 12842 చెన్నై సెంట్రల్ - షాలిమార్, 12509 ఎస్ఎంవి బెంగళూరు - గౌహతి ఎక్స్‌ప్రెస్, 22606 విల్లుపురం - పురేలియా ఎక్స్‌ప్రెస్, 22641 త్రివేండ్రం - షాలిమార్ ఎక్స్‌ప్రెస్, 12551 ఎస్ఎంవి బెంగళూరు - కామాఖ్య ఎక్స్‌ప్రెస్, 12864 ఎస్ఎంవి బెంగళూరు - హౌరా, 12253 ఎస్ఎంవి బెంగళూరు - భాగల్పూర్ ఎక్స్‌ప్రెస్, 18046 హైదరాబాద్ - షాలిమార్, 12704 సికింద్రాబాద్ - హౌరా ఫలక్‌నామా, 12703 హౌరా - సికింద్రాబాద్ ఫలక్‌నామా, 12245 హౌరా - ఎస్ఎంవి బెంగళూరు దురంతో ఎక్స్‌ప్రెస్, 18045 షాలిమార్ - హైదరాబాద్ ఈస్ట్‌కోస్ట్ ఎక్స్‌ప్రెస్, 20889 హౌరా - తిరుపతి, 12666 కన్యాకుమారి - హౌరా ఎక్స్‌ప్రెస్, 20890 తిరుపతి - హౌరా ఎక్స్‌ప్రెస్, 22641 త్రివేండ్రం - షాలిమార్ ఎక్స్‌ప్రెస్ రైళ్లను రైల్వే శాఖ రద్దు చేసింది.

**9 గంటలకు విజయవాడ చేరుకున్న ప్రత్యేక రైలు**

భువనేశ్వర్ నుంచి చెన్నై సెంట్రల్‌కు ట్రైన్ నెంబరు పి/13671 ఒడిశాలో రైలు దుర్ఘటన జరిగిన ప్రాంతం నుంచి శనివారం బయలుదేరింది. ఈ ట్రైన్‌లో సుమారు 250 మంది ప్రయాణికులు ఉన్నారని దక్షిణ మధ్య రైల్వే పేర్కొంది. ఈ రైలు విజయవాడకు రాత్రి 9 గంటలకు 6వ నెంబరు ప్లాట్ ఫారమ్‌కు చేరుకుంది. భువనేశ్వర్ నుంచి చెన్నై సెంట్రల్‌కు ట్రైన్ నెంబరు పి/13671 ఒడిశాలో రైలు దుర్ఘటన జరిగిన ప్రాంతం నుంచి శనివారం బయలు దేరిన రైలు విజయవాడకు రాత్రి 9 గంటలకు 6వ నెంబరు ప్లాట్ ఫారమ్‌కు చేరుకుంది. ఆ రైలులో సుశాంత్‌కుమార్‌దాస్, మహుల్ దాస్, మందిరదాస్, రఘుబాబు, బిందుశ్రీ, రాంబాబు, మానస, బిశ్వాస్ లక్ష్మి, అబు కాశిమ్ లస్కర్, హృదయానంద్ ఉన్నారని విజయవాడ రైల్వే అధికారులు తెలిపారు. ఆదివారం ఉదయానికి చెన్నై సెంట్రల్‌కు ప్రత్యేక రైలు చేరనుంది.

**గవర్నర్, సిఎం, చంద్రబాబు, పవన్ కల్యాణ్ దిగ్భ్రాంతి**

ఒడిశాలో జరిగిన రైలు ప్రమాదంపై రాష్ట్ర గవర్నరు జస్టిస్ ఎస్ అబ్దుల్ నజీర్, ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి, టిడిపి అధినేత చంద్రబాబు, జనసేన అధినేత పవన్‌కల్యాణ్ వేర్వేరు ప్రకటనల్లో తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు తమ ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

## 'ఉక్కు' పోరాటం.. స్ఫూర్తిదాయకం

- విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ

ప్రజాశక్తి - ఉక్కునగరం (విశాఖపట్నం)

విశాఖ ఉక్కు కర్మాగారం పరిరక్షణ కోసం రెండేళ్లకుపైగా సాగుతున్న పోరాటం ఎంతో స్ఫూర్తిదాయకంగా నిలుస్తోందని విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ నాయకులు తెలిపారు. స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా కూర్మన్నపాలెం కూడలిలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు శనివారానికి 842వ రోజుకు చేరాయి. దీక్షల్లో స్టీల్ టిపిపి, పిఎంఇ, స్టోర్స్, ఆర్ఇడి, ఇఎండి విభాగాలకు చెందిన ఉద్యోగులు కూర్చున్నారు. వారినుద్దేశించి ఆయా విభాగాల ప్రతినిధులు మాట్లాడుతూ ప్రభుత్వ రంగ సంస్థల మనుగడకు మోడీ ప్రభుత్వ హయాంలో ప్రమాదం పొంచి ఉందని, ఈ నేపథ్యంలో అకుంఠిత దీక్షతో సాగుతున్న స్టీల్‌ప్లాంట్ పరిరక్షణ పోరాటం ఎంతో మందిలో స్ఫూర్తినింపుతోందని తెలిపారు. ఇతర ప్రభుత్వ రంగ సంస్థల్లోనూ స్టీల్‌ప్లాంట్ కార్మికుల పోరాటం గురించి చర్చ జరుగుతోందన్నారు. స్టీల్‌ప్లాంట్‌కు సొంత గనులు కేటాయించి, పూర్తి స్థాయి ఉత్పత్తి సామర్థ్యంతో నడపాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని విజ్ఞప్తి చేశారు.

## శిక్షను నేరుగా తగ్గించే అధికారం ట్రిబ్యునల్‌కు లేదు : హైకోర్టు

ప్రజాశక్తి-అమరావతి

విధి నిర్వహణలో తప్పు చేసిన ఉద్యోగికి క్రమశిక్షణాధికారి విధించిన శిక్షను పరిపాలనా ట్రిబ్యునల్ మార్పు చేయడానికి వీల్లేదని హైకోర్టు తీర్పు చెప్పింది. అధికారి విధించిన శిక్ష తీవ్రంగా ఉందనే నిర్ణయానికి వస్తే శిక్ష తగ్గించాలని ఆ అధికారికి ఆదేశాలు జారీ చేయాలే గానీ, నేరుగా ట్రిబ్యునల్ శిక్షను తగ్గించేందుకు వీల్లేదని స్పష్టం చేసింది. ఒక కానిస్టేబుల్‌కు క్రమశిక్షాణాధికారి విధించిన శిక్షను ట్రిబ్యునల్ తగ్గించడాన్ని తప్పుపడుతూ న్యాయమూర్తులు సిహెచ్ మానవేంద్రనాథ్ రాయ్, జస్టిస్ వి గోపాలకృష్ణారావుతో కూడిన డివిజన్ బెంచ్ తీర్పు చెప్పింది.

1984లో పోలీసు కానిస్టేబుల్‌గా నియమితులైన విశాఖకు చెందిన మురహరిరావు విధి నిర్వహణలో అనేక ఆరోపణలు వచ్చాయి. ఎస్ఐనని చెప్పుకుంటూ భూపాల్ చంద్ అనే వ్యక్తి నుంచి రూ.5 వేలు వసూలు చేశారు. హన్మంతరావు అనే వ్యక్తి ఇంట్లోకి చొరబడి తనిఖీలు నిర్వహించి ఎక్సైజ్ కేసులో ఇరికిస్తానని బెదిరించి డబ్బు డిమాండ్ చేశారు. ఇలాంటి ఇతర ఆరోపణలపై విచారణ జరిపి నివేదికపై అధికారులు అతని వివరణ కోరారు. రిప్లైతో సంతృప్తి చెందని అధికారులు 1999లో అతని టైం స్కేల్‌లో పర్మినెంట్‌గా కోత విధించారు. దీనిపై 2002లో ఎపి పరిపాలన ట్రిబ్యునల్‌లో కేసు వేశారు. ఆరోపణలు వాస్తవమేనని అంగీకరిస్తూ టైం స్కేల్‌లో కోతను కొంత తగ్గించింది. దీనితోపాటు సీనియార్టీ, పెన్షన్ ఇతర ప్రయోజనాల నిమిత్తం సస్పెన్షన్ కాలాన్ని డ్యూటీలో ఉన్నట్లు పరిగణించాలని ట్రిబ్యునల్ 2009లో తీర్పు చెప్పింది. దీనిని మురహరిరావు హైకోర్టులో సవాల్ చేస్తే 2009లో కొట్టేసింది. ఇదే సమయంలో అతనికి విధించిన శిక్షను ట్రిబ్యునల్ తగ్గించడాన్ని హోంశాఖ హైకోర్టులో పిటిషన్ వేసింది. దీనిపై హైకోర్టు పైవిధంగా తీర్పు చెప్పింది.

## మరో 2 రోజులు అధిక ఉష్ణోగ్రతలు

- నేడు 135 మండలాల్లో తీవ్ర వడగాడ్పులు
- విపత్తుల నిర్వహణ సంస్థ

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్రంలో మరో రెండు రోజులు అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉన్నట్లు విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టరు బిఆర్ అంబేద్కర్ తెలిపారు. ఈ మేరకు శనివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ నెల 4న అల్లూరి జిల్లాలోని చింతూరు, కృష్ణా జిల్లాలోని ఉయ్యూరులో తీవ్ర వడగాడ్పులు, మరో 135 మండలాల్లో వడగాడ్పులు ప్రభావం ఉంటుందని పేర్కొన్నారు. ఈ నెల 5న రాష్ట్ర వ్యాప్తంగా 8 మండలాల్లో తీవ్ర వడగాడ్పులు, 268 మండలాల్లో వడగాడ్పులు ప్రభావం చూపిస్తాయన్నారు. ఈ నెల 3న పల్నాడు జిల్లా రావిపాడులో 45.6 డిగ్రీల ఉష్ణోగ్రత, గుంటూరు జిల్లా మంగళగిరి, తూర్పుగోదావరి జిల్లా పేరవలి, బాపట్ల జిల్లా వేమూరు, మన్యం జిల్లా పేదమేరంగిలో 45.5 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయని అన్నారు. 14 మండలాల్లో తీవ్ర వడగాడ్పులు, 143 మండలాల్లో వడగాడ్పులు వీచినట్లు తెలిపారు. ఈ నెల 4న విజయనగరం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, కాకినాడ, తూర్పుగోదావరి, ఏలూరు, కృష్ణా, ఎన్‌టిఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు, ప్రకాశం, నెల్లూరు, తిరుపతి జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో 44 నుంచి 45 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని పేర్కొన్నారు. కోనసీమ, పశ్చిమగోదావరి, కర్నూలు, నంద్యాల, వైఎస్ఆర్, అన్నమయ్య, చిత్తూరు జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో 42 డిగ్రీల నుంచి 43 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశముందని తెలిపారు. శ్రీకాకుళం, విశాఖ, అనకాపల్లి, అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో 39 నుంచి 41 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశముందని పేర్కొన్నారు.

**ఇన్‌సాల్వెన్సీ మరియు బ్యాంక్రప్టసీ కోడ్, 2016 క్రింద ఆస్థులు అమ్మకానికి ఇ-వేలం ప్రకటన**

**మెసర్స్ నితిన్ గ్రైన్స్ & మిల్స్ ప్రైవేట్ లిమిటెడ్**
(CIN: U15400AP2014PTC095200)
18-3-60/సి, రోడ్ నెం. 2, శ్రీహరి కాలనీ, శాంతినగర్, తిరుపతి-517501, ఆంధ్రప్రదేశ్

**మెసర్స్ నితిన్ న్యూట్రిషన్స్ ప్రైవేట్ లిమిటెడ్**
(CIN : U15122AP2014PTC095051)
18-3-60/సి, సాయి శ్రవంతి కళ్యాణమండపం, ఖాదీ కాలనీ, తిరుపతి, ఏ.పి.-517501 IN

**మెసర్స్ నితిన్ ప్రోటీన్స్ ప్రైవేట్ లిమిటెడ్**
(CIN : U15137AP2014PTC095221)
18-3-60/సి, రోడ్ నెం. 2, శ్రీహరి కాలనీ, శాంతినగర్, తిరుపతి-517501, ఆంధ్రప్రదేశ్
(పైన తెలిపిన 3 ప్లాంట్స్ బూరగమండ గ్రామం, సోడం మండలం, పిలేరు సబ్‌డిస్ట్రిక్ట్, చిత్తూరు జిల్లా వద్ద ఉన్నవి)

**(లిక్విడేషన్‌లో ఉన్నవి)**

గౌరవనీయ **NCLT, అమరావతి బెంచ్** వారి లిక్విడేషన్ ఉత్తర్వుల నియమాలననుసరించి, సంబంధిత కార్పోరేట్ ఋణగ్రహీతల యొక్క వ్యాపారములు అమ్మకం కొరకు లిక్విడేటర్ వారిచే బహిరంగ ప్రకటన ఇవ్వటమైనది. ఇన్సాల్వెన్సి & బ్యాంక్రప్టసి బోర్డు ఆఫ్ ఇండియా (లిక్విడేషన్ ప్రక్రియ) నిబంధనలు 2016 యొక్క 32 మరియు 33 నిబంధనలతో కూడిన 2016 ఇన్సాల్వెన్సి & బ్యాంక్రప్టసి కోడ్ నియమావళి పరిధిలో **"ఎక్కడ ఉన్నది అక్కడ" "ఏమి ఉంటే అది" "అక్కడ ఏమి ఉంటే అది"** మరియు "రీకోర్స్ లేని ప్రాతిపదికపైన అమ్మకం నిర్వహించబడుతుంది.

| లిక్విడేషన్‌లో ఉన్న కంపెనీ పేరు | బిడ్‌డాక్యుమెంట్లు సమర్పణకు ఆఖరి తేదీ. | క్వాలిఫైడ్ బిడ్డర్ల ప్రకటనకు ఆఖరు తేదీ. | వేలంలో ఉన్న ఆస్థుల తనిఖీ కొరకు ఆఖరు తేదీ. | ధరావత్తు సమర్పించుటకు ఆఖరి తేదీ | వేలం తేదీ మరియు సమయం |
|---|---|---|---|---|---|
| మెసర్స్ నితిన్ గ్రైన్స్ & మిల్స్ ప్రైవేట్ లిమిటెడ్ | 18-06-2023 | 21-06-2023 | 22-06-2023 నుండి 28-06-2023 | 30-06-2023 | 02-07-2023 ఉ॥10.00 నుండి ఉ॥ 11.00 వరకు |
| మెసర్స్ నితిన్ న్యూట్రిషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ | 18-06-2023 | 21-06-2023 | 22-06-2023 నుండి 28-06-2023 | 30-06-2023 | 02-07-2023 ఉ॥11.00 నుండి మ॥ 12.00 వరకు |
| మెసర్స్ నితిన్ ప్రోటీన్స్ ప్రైవేట్ లిమిటెడ్ | 18-06-2023 | 21-06-2023 | 22-06-2023 నుండి 28-06-2023 | 30-06-2023 | 02-07-2023 మ॥12.00 నుండి మ॥ 01.00 వరకు |

సంబంధిత కార్పొరేట్ ఋణగ్రహీత యొక్క వ్యాపారం అమ్మకం

| కార్పొరేట్ ఋణగ్రహీత పేరు | రిజర్వుధర (మొత్తం రూ॥లలో) | ధరావత్తు (మొత్తం రూ॥లలో) | కనిష్ట బిడ్ పెంపుదల విలువ (రూ॥లలో) |
|---|---|---|---|
| మెసర్స్ నితిన్ గ్రైన్స్ & మిల్స్ ప్రైవేట్ లిమిటెడ్ | 2,12,57,640/- | 21,25,764/- | రూ॥ 1 లక్ష |
| మెసర్స్ నితిన్ న్యూట్రిషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ | 79,38,000/- | 7,93,800/- | రూ॥ 1 లక్ష |
| మెసర్స్ నితిన్ ప్రోటీన్స్ ప్రైవేట్ లిమిటెడ్ | 64,29,780/- | 6,42,978/- | రూ॥ 1 లక్ష |

సూచనలు, నియమ నిబంధనలు :

1) అమ్మకం ఎలాంటి వారంటీలు మరియు నష్ట పరిహారములు లేకుండా నిర్వహించబడుతుంది.
2) కంపెనీ యొక్క ఆస్థులు గురించి ఆన్‌లైన్ ఇ-వేలం బిడ్ ఫారం, డిక్లరేషన్ మరియు అండర్ టేకింగ్, ఆన్‌లైన్ ఇ-వేలం అమ్మకం యొక్క సాధారణ నియమ నిబంధనలు పూర్తి మరియు వివరణాత్మక సమాచారం "ఇ-వేలం ప్రక్రియ సమాచార డాక్యుమెంట్" నందు లభించును. "ఇ-వేలం ప్రక్రియ సమాచార డాక్యుమెంట్"తో కూడిన అమ్మకం ప్రకటన **https://www.bankeauctions.com (మెసర్స్ C1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్)** నందు లభిస్తాయి లేదా సంప్రదించండి **శ్రీ ధరణి, ఫోన్ : 9948182222, ఇ-మెయిల్ : telangana@c1india.com.**
3) "ఇ-వేలం ప్రక్రియ సమాచార డాక్యుమెంట్" నందు నిర్ణయించిన వాటితో సహా సంబంధిత నియమ నిబంధనలు తప్పనిసరిగా చదివి మరియు అంగీకరించిన తర్వాత ఆసక్తిగల బిడ్డర్స్ వేలంలో పాల్గొనవలెను.
4) ఇది విశ్వసనీయ బిడ్డర్స్‌ను ఆహ్వానించుటకు నిర్దేశించినది మరియు అమ్మకమునకు ప్రభావితం చేయుటకు లిక్విడేటర్ లేదా కార్పోరేట్ ఋణగ్రహీత తరపున ఎలాంటి బిడ్డింగ్ బాధ్యతలు సృష్టించుటకు కాదు. ఎలాంటి కారణములు చూపకుండా లిక్విడేటర్ ఏదైన లేదా అన్ని ఆఫర్లు అంగీకరించుటకు లేదా తిరస్కరించుట, లేదా ఇ-వేలం వాయిదా వేయుట / రద్దు చేయుట లేదా ఏ దశలోనైన వేలం ప్రొసీడింగ్స్ నుండి ఏదైనా ఆస్థిని ఉపసంహరించుటకు హక్కు కలిగిఉన్నారు.
5) కోడ్ 35 విభాగం క్లాజు (ఎఫ్) నియమావళి ప్రకారం, కోడ్ యొక్క 29ఎ విభాగం (కాలానుగుణంగా సవరించునది) పరిధిలో నిర్దేశించిన అర్హతా యోగ్యతలు కలిగి ఉండకుండా బిడ్ దాఖలు చేయుటకు ఆసక్తిగల బిడ్డర్ అర్హులుకారు.
6) 2016 ఇన్సాల్వెన్సీ మరియు బ్యాంక్రప్టసి కోడ్ నియమావళికి మరియు అందు నిర్దేశించిన లిక్విడేషన్ ప్రక్రియ నిబంధనలకు లోబడి అమ్మకం ఉంటుంది.
7) డాక్యుమెంట్లు మరియు ధరావత్తును లిక్విడేటర్ వారికి ఇ-మెయిల్ ద్వారా మరియు హార్డ్ కాపీను వేలం డాక్యుమెంట్‌లోని నిర్ణీత నమూనాలో **18-06-2023**న లేదా ఆలోగా దాఖలు చేయవలెను.
8) ఏదైన వివరాలు కొరకు దయచేసి క్రింది సంతకందారుని సంప్రదించండి మొబైల్ : **9949926945** లేదా ఇ-మెయిల్ ఐడి : **ip.caier@gmail.com**

సం/- ఇమ్మానేని ఈశ్వరరావు, లిక్విడేటర్
IBBI Reg. No:IBBI/IPA-001/IP-P01224/2018-19/11943
ఇ-మెయిల్ ఐడి : ip.caier@gmail.com, మొబైల్ : 9949926945

తేది. : 04-06-2023
ప్రదేశం : విజయవాడ